
ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఎత్తుకొని డ్యాన్స్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ప్రజాఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన రూరల్ ఎమ్మెల్యేబాజిరెడ్డి గోవర్ధన్, వేదికపై ఎంపీ సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, బీఆర్ఎస్ నేతలు సంజీవ్‌రెడ్డి, కోటపాటి నర్సింహనాయుడు తదితరులు

# గులాబీ జోరు..

## దద్దరిల్లిన డిచ్‌పల్లి



సభకు హాజరైన జనం, అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్


సభకు తరలివస్తున్న జనం


పోలీసుల నిఘా : సభా ప్రాంగణం, పరిసరాలను పరిశీలిస్తున్న పోలీసు సిబ్బంది


సభలో సెల్ఫీ తీసుకుంటున్న మహిళలు


సారుకే మా మద్దతు.. ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న దివ్యాంగులు

- నిజామాబాద్ రూరల్ ప్రజాఆశీర్వాద సభ సక్సెస్
- గులాబీమయమైన డిచ్‌పల్లి.. దండులా కదిలివచ్చిన ప్రజానీకం
- బాజిరెడ్డిని గెలిపించండి.. రూరల్‌ను మరింత అభివృద్ధి చేస్తా..
- ప్రజలకు మాటిచ్చిన సీఎం కేసీఆర్
- జై బీఆర్ఎస్.. జయహో కేసీఆర్ అంటూ నినదించిన జనం

**నిజామాబాద్** జిల్లా డిచ్‌పల్లి మండల కేంద్ర సమీపంలో రూరల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమయ్యింది. సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సభకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన వేలాది జనం దండులా తరలివచ్చారు. నలుదిక్కుల నుంచి వచ్చిన జనంతో సభా ప్రాంగణం నిండిపోయింది. మధ్యాహ్నం 2గంటల వరకు నిజామాబాద్, డిచ్‌పల్లి రహదారులన్నీ జనసందోహమయ్యాయి. సభా ప్రాంగణానికి సీఎం కేసీఆర్ రెండు గంటలు ఆలస్యంగా వచ్చినా.. వేలాది సంఖ్యలో వచ్చిన జనాలు ఓపికతో వేచి ఉన్నారు. సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న ప్రజలు.. వివిధ పథకాలను వివరిస్తూ, మళ్లీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేస్తామని ప్రకటించగానే చప్పట్లు, కేరింతలతో సభా ప్రాంగణం మార్మోగింది.


వాహనంపై కూర్చొని సీఎం కేసీఆర్ ప్రసంగం వింటున్న యువకులు





సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న మహిళలు


సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న పీసీసీ కార్యదర్శి భూమారెడ్డి




చిన్నారుల జోష్..


మా మద్దతు నీకే బిడ్డా..



## సభ సైడ్‌లైట్స్..

- మధ్యాహ్నం 12 గంటలకు సభా ప్రాంగణానికి జనం రాక ప్రారంభమైంది.
- బస్సులు, ప్రైవేటు వాహనాల్లో వచ్చిన జనంతో డిచ్‌పల్లి మొత్తం రద్దీ నెలకొన్నది.
- 1.01 గంటలకు ధూంధాం కళాకారులు బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలపై పాటలు పాడుతూ జనంలో జోష్ తెచ్చారు.
- 2.00గంటలకు గులాబీల జెండలమ్మ పాటకు మహిళలు, యువకులు, చిన్నారులు సంబురంగా డ్యాన్స్ చేశారు.
- 4.12గంటలకు సభా ప్రాంగణం చుట్టూ సీఎం కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ చక్కర్లు కొట్టడంతో ప్రజలు చేతులూపుతూ స్వాగతం పలికారు.
- 4.25గంటలకు సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.
- 4.33గంటలకు ప్రజలకు అభివాదం చేసిన సీఎం కేసీఆర్.. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 24 నిమిషాలపాటు ప్రసంగించారు.


పార్కింగ్ స్థలంలో ఆర్టీసీ బస్సులు



సారే కావాలి.. కారే గెలవాలి : ప్లకార్డును ప్రదర్శిస్తున్న యువకుడు

